## హిందీ దినోత్సవ నిర్వహణ – కార్యక్రమ నివేదిక

| | |
|---|---|
| కార్యక్రమం పేరు | – హిందీ భాషా దినోత్సవం |
| నిర్వహించిన సందర్భం | – రాష్ట్ర భాషా వారోత్సవ వేడుకలు |
| నిర్వహించిన తేది | – 23-09-2017 |
| కార్యక్రమ నిర్వాహకులు | – ద్వితీయ భాషల విభాగములు |
| పాల్గొన్న వారు | – కళాశాల హిందీ విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు |
| సభాధ్యక్షత | – ద్వితీయ భాషా విభాగములు |
| ముఖ్య అతిథి | – ద్వితీయ భాషా విభాగాధిపతులు |
| కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం | – హిందీ భాషా విశిష్టతను నేటి యువతకు తెలియజెప్పడం. |

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో జాతీయ భాష హిందీ ప్రాముఖ్యతను తెలిపే విధంగా హిందీ భాషా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కళాశాల ద్వితీయ భాషల విభాగముల ఆధ్వర్యంలో హిందీ భాషా వారోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. విద్యార్థినులకు హిందీ భాషయొక్క ప్రాముఖ్యతను తెలుపడం, అందులోని సౌందర్యాన్ని పరిచయం చేయడం ఈ కార్యక్రమ నిర్వహణలో ముఖ్య ఉద్దేశ్యం. ద్వితీయ భాషల విభాగ ముల అధిపతులు బి. హేమమాలిని, జె. కృష్ణవేణి, డా॥ కె.కె.వి.శర్మ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్కృత విభాగాధిపతి శర్మ గారు మాట్లాడుతూ హిందీ మన జాతీయ భాష కనుక ప్రతి ఒక్కరూ ఆ భాషను నేర్చుకోవాలని, మనకు ఆ భాష తెలిసి ఉంటే దేశంలో ఎక్కడికి వెళ్లినా సులభంగా అర్థం చేసు కోగలమని చెప్పారు. హిందీ విభాగాధిపతి జె. కృష్ణవేణి మాట్లాడుతూ హిందీ దివస్ నిర్వహించుకోవడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యాన్ని, ఆ భాష ప్రాముఖ్యతను, దాని వలన ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, ప్రశ్నావళి(క్విజ్), పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేయడం జరిగింది. తరువాత వందన సమర్పణతో సభ ముగిసింది.

**కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం**

హిందీ దివస్ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీల నిర్వహణ.





హిందీ దివస్ సందర్భంగా విద్యార్థినులకు ప్రశ్నావళి (క్విజ్) నిర్వహణ





హిందీ దివస్ సమావేశ కార్యక్రమం




ఉపన్యసిస్తున్న సంస్కృత విభాగాధిపతి




హిందీ విభాగాధిపతి ఉపన్యాసం




విద్యార్థిని ఉపన్యాసం



## పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం






# వర్చువల్ ల్యాబ్‌లో బోధన – కార్యక్రమ నివేదిక

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమీషనరు సూచనల మేరకు కళాశాలలో వర్చువల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థినులకు ప్రవీణులైన, ఉన్నత విద్యా బోధనలో నిష్ణాతులైన ఉపన్యాసకుల బోధన అవసరమని, అప్పుడే వారిలో బహుముఖమైన ప్రజ్ఞ సాధ్యమని, అందుకు ఈ బోధనా విధానం ఉపకరిస్తుందని నిపుణుల అభిప్రాయం. ఇందులో భాగంగా కె.యస్.యన్ కళాశాలలో కూడా వర్చువల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. 23-09-2017 న ద్వితీయ భాషల విభాగములు సంయుక్తంగా ప్రథమ సంవత్సర విద్యార్థినులకు వర్చువల్ ల్యాబ్‌లలో బోధనా విధానాన్ని పరిచయం చేయడం జరిగింది. అంతర్జాలంలో నుండి తమకు సంబందించిన పాఠాలను ఎలా చూడవచ్చో ఈ సందర్భంగా వారికి అవగాహన కలిగించడం జరిగింది.



వర్చువల్ ల్యాబ్‌లో బోధన గురించి విద్యార్థినులకు వివరిస్తున్న ద్వితీయ భాషల విభాగాధిపతులు







